క్లుప్తంగా

నేడు నూతన పింఛన్ల పంపిణీ

పెదపాడు: మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల ప్రభుత్వం మంజూరు చేసిన పింఛన్లను ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి చేతల మీదుగా పంపిణీ చేయనున్నట్లు పెదపాడు ఎంపీడీవో ఎస్ నిర్మలజ్యోతి తెలిపారు. శనివారం ఉదయం 9 గంటలకు పెదపాడు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్న సమావేశంలో లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. పెదపాడు మండలంలోని అన్ని గ్రామాల అధికారులు, మండలస్థాయి అధికారులు పాల్గొనాలని ఎంపీడీవో తెలిపారు. అనంతరం ఇటీవల నియమించిన సచివాలయ కన్వీనర్ల సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని వారి నుద్దేశించి ప్రసంగిస్తారు.

నేడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ కళాశాలకు కలెక్టర్ రాక

దెందులూరు: జోగన్నపాలెంలోని మౌలానా అబుల్‌కలాం ఆజాద్ జూనియర్ కళాశాలకు కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ముఖ్య అతిథిగా విచ్చేస్తారని కళాశాల ఫౌండర్ కరస్పాండెంట్ మహ్మద్ వలీవుల్లా తెలిపారు. 1వ తరగతి నుంచి ఇంటర్ చదివే విద్యార్థులు రూపొందించిన పరిశోధనలను, ప్రయోగాలను కలెక్టర్ శనివారం పరిశీలించి సైన్స్‌ఫేర్‌ను ప్రారంభిస్తారన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

ఏపూరు సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలుపుదల

పెదపాడు: ఏపూరు సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు అప్పనవీడు, తాళ్లమూడి ఏపూరు పరిసర ప్రాంతాల్లో శనివారం విద్యుత్ నిలుపుదల చేస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టీ శశిధర్ తెలిపారు. విద్యుత్ లైన్లు మరమ్మతుల దృష్ట్యా ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ నిలుపుదల చేస్తున్నామని విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని డీఈ శశిధర్ కోరారు.

కొమరేపల్లిలో జగనన్న లేఅవుట్ల తనిఖీ



కొమరేపల్లిలో జగనన్న లేఅవుట్‌ను తనిఖీ చేస్తున్న తహసీల్దార్ ఎన్‌వీ నాంచారయ్య

దెందులూరు: జగనన్న కాలనీ లబ్ధిదారులు త్వరితగతిన ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలని దెందులూరు తహసీల్దార్ ఎన్‌వీ నాంచారయ్య అన్నారు. శుక్రవారం కొమరేపల్లిలో జగనన్న లేఅవుట్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇళ్ల మంజూరైన లబ్ధిదారులతో ఆయన మాట్లాడుతూ జగనన్న కాలనీలకు తాగునీరు, విద్యుత్,రోడ్లు, ఇళ్ల నిర్మాణం మెటీరియల్ స్టోర్ చేసుకునేందుకు గోడౌన్ స్థానికంగా ఏర్పాటు చేస్తామన్నారు. త్వరితగతిన లబ్ధిదారులంతా ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకుని గృహప్రవేశాలు చేయాలన్నారు. ఆయన వెంట హౌసింగ్ ఏఈ విద్య, వీఆర్‌ఓ రాము ఉన్నారు.

కోడిపందేలు, పేకాటపై కఠిన చర్యలు

దెందులూరు: ఏ గ్రామంలోనైనా సంక్రాంతి పర్వదినం సందర్భంగా కోడిపందేలు, పేకాట, గుండాట తదితర చట్టవ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని దెందులూరు తహసీల్దార్ ఎన్‌వీ నాంచారయ్య అన్నారు. శుక్రవారం కొత్తగూడెం గ్రామ సచివాలయంలో సర్పంచ్ పరసా లక్ష్మిసుజాత కనకరాజు అధ్యక్షత నివారణపై అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో తహసీల్దార్ మాట్లాడుతూ చట్టవ్యతిరేక కార్యక్రమాలకు దూరంగా ఉంటూ సాంప్రదాయ క్రీడలు ఆడుకోవాలన్నారు. వైఎస్సార్‌సీపీ గ్రామ అధ్యక్షుడు కోటిపల్లి సురేష్, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి సంతోష్, గ్రామ సచివాలయ ఉద్యోగులున్నారు.

భద్రకాళి మాతను దర్శించుకున్న వాసుబాబు



ఉంగుటూరు భద్రకాళి అమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే వాసుబాబు

ఉంగుటూరు: ఉంగుటూరు భద్రకాళీ మాతను స్థానిక శాసనసభ్యుల పుప్పాలవాసుబాబు శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయ మర్యాదలతో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి సత్కరించారు. వాసుబాబు వెంట ఉంగుటూరు ఎంపీటీసీ సభ్యుడు పెనుగొండ బాలకృష్ణ, వైసీపీ మండల కన్వీనరు మరడ మంగరావు, సర్పంచ్‌ల ఛాంబర్ మండల అధ్యక్షుడు పుత్సకాయల విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

12న మంచెం గోపాలకృష్ణయ్య విగ్రహావిష్కరణ

భీమడోలు: భీమడోలు గ్రామ సర్పంచ్‌గా 27 ఏళ్ల పాటు సేవలందించిన దివంగత మంచెం గోపాలకృష్ణయ్య విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమం ఈనెల 12వ తేదీ గురువారం నిర్వహించనున్నట్టు కమిటీ అధ్యక్షుడు ఈతకోట సుబ్బారావు తెలిపారు. ఈ విగ్రహాన్ని పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

ప్రజా సంక్షేమమే సీఎం జగన్ లక్ష్యం

ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

నిడమర్రు: ప్రజా సంక్షేమమే సీఎం జగన్‌మోహన్ రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. శుక్రారం బువ్వనపల్లి గ్రామంలో గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా వినాయకుని ఆలయంలో ఎమ్మెల్యే వాసుబాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారంతో గడప గడపకు మన ప్రభుత్వం నియోజకవర్గంలో చేపట్టి 112వ రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమంకు హాజరైన ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు ఇంటింటికి తిరిగి ప్రతీ కుటుంబాన్ని పలకరించి ఆయా కుటుంబాలకు గత మూడేళ్లలో ప్రభుత్వ పరంగా అందిన సంక్షేమ లబ్ధిని వివరించి సంబంధిత కరపత్రాలను అందించారు. పథకాల అమలు తీరుపై ప్రజల స్పందన తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుబాబు మాట్లాడుతూ అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలు అందించడంతో పాటు గ్రామాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు ముఖ్యమంత్రి పాలనపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. వైఎస్సార్ సీపీకి రోజు రోజుకు ఆదరణ పెరగడంతో టీడీపీ నేతల్లోనూ, చంద్రబాబుకు వెన్నులో వణుకుపుడుతోందన్నారు. ఎల్లోమీడియాకు అవసరమైన ఫోటోలు, వీడియోలు కోసం ఇరుకు సందుల్లో రోడ్ షోలు నిర్వహించి వరుసగా ప్రజల ప్రాణాలు కోల్పోతుంటే ప్రభుత్వం బాధ్యతగా ప్రజల ప్రాణాలకు భద్రత కల్పించేందుకు,ఆటువంటి సంఘటనలు నిలువరించేందుకు ప్రభుత్వం బాధ్యతగా పోలీస్ యాక్టుకు లోబడి జీవో నెం-1 జారీ చేసిందన్నారు. ఈ విషయంలో ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని, ఈ జీవో అన్ని పార్టీలకు వర్తింస్తుందన్న విషయం ప్రజలు గమనించారన్నారు. సభలు, సమావేశాల్లో నిబంధనలు చంద్రబాబు పాటించి ఉంటే అమాయకులు చనిపోయేవారా అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. ప్రతిపక్షాలు ఎన్ని విమర్శలు చేసిన ప్రజా శ్రేయస్సు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం పార్టీ పరిశీలకులు వేంద్ర వెంకటస్వామి, వైసీపీ మండల ఇన్‌చార్జ్ పుప్పాల కన్నబాబు, జెడ్పీటీసీ కోడే కాశి, ఎంపీపీ ధనుకొండ ఆదిలక్ష్మి, వైసీపీ కన్వీనర్ సంకు సత్యకుమార్, వైఎస్ ఎంపీపీ సమయం వీర రాఘవులు, సర్పంచ్ కిలారి సత్యవతి రవిబాబు, ఉప సర్పంచ్ వెల్లంకి నరేష్, ఎంపీటీసీ వలపు రాజేశ్వరి, గ్రామ పార్టీ అధ్యక్షులు సంకు శ్రీనువాసరావు, ఎంపీడీవో పీవీవీ ప్రకాష్, మండల అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులున్నారు.



బువ్వనపల్లిలో ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

పింఛన్ల పెంపుతో ముందే సంక్రాంతి

ఉంగుటూరు: పింఛన్ల పెంపుతో సంక్రాంతి పండుగల ముందే వచ్చిందని ఉంగటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. ఉంగుటూరులో 388 పెన్షన్లు పంపిణీ కార్యక్రమాన్ని వాసుబాబు ప్రారంభించారు. ఈసందర్భంగా జరిపిన సభలో ఎమ్మెల్యే వాసుబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రాష్ట్రంలో 34 లక్షలు పెన్షన్లు అమలు చేస్తే జగన్ ప్రభుత్వం వచ్చాక 64లక్షలు పెన్షన్లు అమలుచేస్తు 1లక్ష 65 కోట్లు వృద్ధులకు అందచేయడం జరగుతోందని వాసుబాబు అన్నారు. వృద్ధులు ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి జగన్‌ను తమ పెద్దకొడుకుగా బావిస్తున్నారన్నారు. పెన్షన్ సొమ్ములు వచ్చాక వృద్ధులో ధైర్యం పెరిగిందని అన్నారు. గడప గడపకు మనప్రభుత్వంలో తమకు వృద్ధుల నుంచి మంచి స్పందన లభిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో ప్రేమాన్విత మాట్లాడుతూ వలంటీర్లు సేవాబావంతో పారదర్శకంగా పనిచేయాలని సూచించారు . ఈ సమావేశంలో సొసైటీ అధ్యక్షుడు పపారావుబాబ్జి, వైసీపీ మండల కన్వీనర్ మరడమంగరావు, ఎంపీపీ గంటశ్రీలక్ష్మి, ఆప్కోరాష్ట్ర మాజీ డైరెక్టరు దొంతంశెట్టి సత్యనారాయణ, వైసీపీ జిల్లా కార్యదర్శి పుప్పాలగోపి, ఎంపీటీసీలు పెనుగొండ బాలకృష్ణ, సందకరాంబాబు, వైసీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు మందజయలక్ష్మి, వైసీపీ కార్యదర్శి బావనసూరిబాబు, వైసీపీ గ్రామ అధ్యక్షుడు కోరాడ శివ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

శివాలయాల్లో ప్రత్యేక పూజలు

భీమడోలు: శివ ముక్కోటిను పురస్కరించుకుని శైవ క్షేత్రాలు శుక్రవారం తెల్లవారుజాము నుంచి భక్తులతో కిటకిటలాడాయి. ఉత్తర ద్వారంలో కొలువైన స్వామి వారిని భక్తులు విశేషంగా దర్శించుకున్నారు. మండలంలోని గుండుగొలను, పూళ్ల, భీమడోలు తదితర గ్రామాల్లోని శివాలయాల్లో భక్తులు స్వామి వారిని దర్శించుకునేందుకు బారులు తీరారు. దేవదాయ ధర్మదాయ శాఖ పరిధిలోని గుండుగొలనులో వేంచేసియున్న శ్రీభ్రమరాంబికా మల్లేశ్వర స్వామి వారిని ఆలయ పూజారులు లంకా శివకుమార్, లంకా శ్రీనివాస్ శర్మల ఆధ్వర్యంలో స్వామి వారికి విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం గ్రామంలో స్వామి, అమ్మవార్లను వీర నాట్య సహిత గ్రామోత్సవాన్ని నిర్వహించారు.

సంక్రాంతి ఆటల పోటీల కరపత్రం విడుదల

ఏలూరు (టూటౌన్): యువతను చెడు వ్యసనాలకు దూరంగా ఉంచడంతో పాటు సంక్రాంతి సంప్రదాయాలకు అనుగుణంగా ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు డీవైఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు పి.శివశంకర్ తెలిపారు. డీవైఎఫ్‌ఐ, విద్య, మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఈ పోటీలను సంక్రాంతి సందర్భంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పోటీల కరపత్రాన్ని స్థానిక పవరుపేటలోని సంఘ కార్యాలయంలో శివశంకర్ విడుదల చేశారు. ఐద్వా ఏలూరు నగర కార్యదర్శి పి.వెంకటరమణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో సువర్ణపాలన... పేదలకు ఆర్థిక భరోసా

- ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి
- రాయన్నపాలెంలో గడపగడపకూ మన ప్రభుత్వం

పెదవేగి : రాష్ట్రంలో అర్హతే ప్రామాణికంగా పేదలకు ఆర్థిక భరోసా అందిస్తూ సువర్ణపాలనే లక్ష్యంగా సీఎం జగన్ సంక్షేమ పాలనను అందిస్తున్నారని దెందులూరు ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. మండలంలోని రాయన్నపాలెంలో శుక్రవారం నిర్వహించిన 99వ రోజు గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆ గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు సీఎం జగన్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాల ద్వారా మూడున్నరేళ్లలో చేకూరిన ప్రయోజనాలను బుక్లెట్లతో వివరించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే 98.5 శాతానికి పైబడి నెరవేర్చామన్నారు. సంక్షేమ పథకాలు అందరికీ అందాలని, లేకుంటే అందుకుగల కారణాలను, ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని వారికి మేలు చేకూర్చడమే లక్ష్యంగా గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అట్టహాసంగా 99వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహిస్తున్న ఎమ్మెల్యేకి స్థానిక ప్రజలు హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. దుశ్శాలువా, గజమాలలతో ఎమ్మెల్యేను సత్కరించారు.



రాయన్నపాలెంలో పథకాల బ్రోచర్ అందజేస్తున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి

అర్హతే ప్రామాణికం

ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి మాట్లాడుతూ కుల, మత, వర్గ, ప్రాంత, పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ ఫలాలను ప్రజలకు అందిస్తున్నారన్నారు. గతంలో ఏదైనా ఒక పథకంలో లబ్ధి పొందాలంటే కాళ్లరిగేలా కార్యాలయాలు, నాయకులు చుట్టూ తిరగాల్సి వచ్చేదన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాలను చిత్తశుద్ధితో అమలు చేస్తోందన్నారు. రాయన్నపాలెంలో గడచిన మూడున్నరేళ్లలో రూ.3.41 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. వివిధ సంక్షేమ పథకాల ద్వారా 4,453 మందికి రూ.6,47,44,650 ఆర్థిక ప్రయోజనం కల్పించామన్నారు. సుమారు 350 మంది పేదలకు నివాస స్థలాలను పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ మేకా లక్ష్మణరావు, జెడ్పీటీసీ పెనుమాల విజయ్ బాబు, ఎంపీపీ తాతా రమ్యకుమర్, సర్పంచ్ పర్వతనేని రమాదేవి, ఎంపీటీసీ మట్టా రాగిణి, విజయరాయి సొసైటీ చైర్‌పర్సన్ పాలడుగు పెదబాబు, రాట్నాలమ్మ దేవస్థాన చైర్మన్ వెంకటేశ్వరరావు, పర్వతనేని నారాయణేశ్వర్, పర్వతనేని జగన్, వార్డు మెంబర్లు, తహసీల్దార్ ఎస్ నాగరాజు, ఎంపీడీఓ జి రాజ్‌మనోజ్, ఇతర అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు



గ్రామకమిటీ సభ్యుల సమావేశంలో మాట్లాడుతున్న సీఐ సుభాష్

గణపవరం: గణపవరం సర్కిల్ పరిధిలోని మూడు మండలాల్లో ఎక్కడా కూడా కోడిపందేలు, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలు జరుగకుండా గట్టి నిఘా ఏర్పాల్లు చేశామని, ఎవరైనా ఈ చర్యలకు పాల్పడితే చర్యలు తీవ్రంగా ఉంటాయని గణపవరం సీఐ ఎంవి సుభాష్ అన్నారు. శుక్రవారం గణపవరం మండలం సరిపల్లె, కొత్తపల్లి, వరదరాజపురం, గ్రామాల్లో సంక్రాంతి సందర్భంగా కోడిపందేలు వంటి చట్టవ్యతిరేక కార్యక్రమాలను నిర్వహించకుండా గ్రామ నిఘాబృందాల సభ్యులు, విఆర్‌వోలు, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రముఖులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. జూదాలు అరికట్టడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. విఆర్‌వోలు, గ్రామపంచాయతీ కార్యదర్శులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. గణపవరం ఎస్సై వేముల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మండలంలో ఎక్కడా కోడిపందేలు జరుగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని, ఎక్కడైనా బరులు ఏర్పాటు చేస్తే కేసులు నమోదు చేయడంతో పాటు బరులు ధ్వంసం చేస్తామని హెచ్చరించారు. ఎక్కడైనా బరులు ఏర్పాటు చేస్తే సంబంధిత స్థల యజమానిపై కూడా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

పరిశుభ్రతతోనే ఆరోగ్యం



మురుగునీటిలో దోమలను చూపుతున్న వైద్య సిబ్బంది

గణపవరం: ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిప్పర పీహెచ్‌సీ సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు. శుక్రవారం పిప్పర పిహెచ్‌సి పరిధిలోని చిలకంపాడు, కాశిపాడు గ్రామాల్లో వైద్య సిబ్బంది ఇంటింటికి తిరిగి అపరిశుభ్రత, దోమలవ్యాప్తి, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఇళ్ల పరిసరాలలో ఉన్నమురుగు నీటికుంటల్లో పెరుగుతున్న దోమలు, లార్వాలను చూపించారు. ఇళ్ల సమీపంలో పాతసామానులు, కొబ్బరి బొండాలు, రుబ్బురోళ్లు, పాత నీటితొట్టిలు వంటివాటిలో ఎక్కువగా దోమలు వృద్ధి చెందుతాయని అందువల్ల అలాంటి వస్తువులు ఇళ్ల ఆవరణలో ఉండకుండా చూసుకోవాలని అవగాహన కల్పించారు. ప్రస్తుత సీజన్‌లో డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా వంటి వ్యాధులు ఎక్కువగా ఉన్నందున ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు.

గడపగడపలో ఘన స్వాగతం

- నేడు మాదేపల్లిలో గడపగడపకు మన ప్రభుత్వం వంద రోజుల పండుగ
- మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల్, ఎమ్మెల్యేలు ఆళ్ల నాని, వాసుబాబు రాక

దెందులూరు: వైఎస్సార్‌సీపీ ప్రతిష్టాత్మకంగా చేపట్టి అమలు చేస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నేటితో దెందులూరు నియోజకవర్గంలో వంద రోజులు పూర్తయ్యాయి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశీస్సులు, ఆదేశాలతో ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి నియోజకవర్గంలో దెందులూరు, పెదవేగి, పెదపాడు, ఏలూరు రూరల్ మండలాల్లో 30 సచివాలయ పరిధిలో 30,120 ఇళ్లను సందర్శించారు. ప్రతి ఇంటికీ వెళ్లి చిరునవ్వుతో పలకరించి రాష్ట్ర ప్రభుత్వం మూడున్నరేళ్లుగా అమలు చేస్తున్న నవరత్న పథకాలతో పాటు అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని వివరించి దీనికి సంబంధించిన కరపత్రాలను అందజేసి, వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గ్రామాల్లో ఎమ్మెల్యే కొఠారుకు ఘన స్వాగతం లభించింది. ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది మండలాల వారీగా, గ్రామాలవారీగా సమస్యలను నమోదు చేసుకున్నారు. చాలా వరకు అక్కడికక్కడే, వారం, పది రోజులు, నెల రోజుల్లో సమస్యలను సంబంధిత శాఖల మండల, జిల్లా అధికారుల ద్వారా పనులు పూర్తి చేయించారు. దెందులూరు నియోజకవర్గ రథసారథి, ఏపీ ఆయిల్‌ఫెడ్ మాజీ చైర్మన్ కొఠారు రామచంద్రరావు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నూరు శాతం విజయవంతం అయ్యేందుకు నేరుగా పర్యవేక్షిస్తున్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ముందు, తరువాత గ్రామాల్లో పరిస్థితులు అధ్యయనం చేసి ప్రతి రోజూ క్యాంపు కార్యాలయంలో సమీక్షిస్తున్నారు. దెందులూరు నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో నాలుగు మండలాల్లో జరిగిన అభివృద్ధి, సంక్షేమంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఏఎంసీ చైర్మన్, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, పార్టీ మండల అధ్యక్షులు, గ్రామ సర్పంచులు, కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్లు, వైస్ సర్పంచులు, వైస్ ఎంపీపీలు, వార్డు మెంబర్లు కోఆపరేటివ్ త్రీమెన్ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు చిత్తశుద్ధితో ఎమ్మెల్యేకు సహకారం అందజేస్తూ నియోజకవర్గంలో గడపగడపకు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

నేడు మాదేపల్లిలో వంద రోజుల వేడుక

దెందులూరు నియోజకవర్గం ఏలూరు మండలం మాదేపల్లిలో ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి అధ్యక్షతన శనివారం గడపగడపకు మన ప్రభుత్వం వంద రోజుల వేడుక నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సమాచారశాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల్, ఎమ్మెల్యే ఆళ్ల నాని, ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు, ఏపీ ఆయిల్‌ఫెడ్ మాజీ చైర్మన్ కొఠారు రామచంద్రరావు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు.

జేఎన్‌టీయూ హ్యాండ్‌బాల్ జట్టు ఎంపిక

దెందులూరు: క్రీడాకారులు నిరంతర సాధన, క్రమశిక్షణతో విజయలక్ష్యంగా కృషి చేయాలని గోపన్నపాలెం సర్పంచ్ కోటే నాగమల్లేశ్వరి కుమార్ అన్నారు. జేఎన్‌టీయూ (కాకినాడ) ఆధ్వర్యంలో శుక్రవారం వేగవరం ఇంజనీరింగ్ కళాశాలలో యూనివర్సిటీ స్థాయి హ్యాండ్‌బాల్ జట్టు ఎంపిక జరిగింది. 8 జిల్లాల్లోని 160 మంది ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఈ ఎంపికలో పాల్గొన్నారు. యూనివర్సిటీ జిల్లాస్థాయి జట్టు వివరాలు ఇలా ఉన్నాయి.

ఎస్.రామసాయి, ఎ.వెంకటేష్, ఏ.సాయికృష్ణ, కే. శ్రీసాయి, కే.భానుప్రసాద్, ఆర్.కార్తీక్, ఎం.వెంకన్న బాబు, ఎ.రాకేష్, జీ. రవితేజ, బీ. సచిన్, జీ.రమేష్, బీ.మనోజ్‌కుమార్, ఆర్.ఈశ్వరరావు, పీ.ప్రవీణ్, వీ. అఖిల్, డీ. గోపాల్, స్టాండ్‌బైగా బీ.యశ్వంత్, ఎన్. నూకరాజు, కే.యువతేజ, ఎ.ధనూష్ ఎంపికయ్యారు. సెలెక్షన్ కమిటీ మెంబర్లుగా ప్రిన్సిపల్ ఎం.రాధాకృష్ణ, ఫిజికల్ ఫ్యాక్టరీ ఎ.సంజీవరావు, ఏఓ కరుణానిధి, ఫ్యాక్టలీ గౌతమ్, హ్యాండ్‌బాల్ చీఫ్ కోచ్ శ్రీనివాసు ఎంపిక కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.



వేగవరం ఇంజనీరింగ్ కళాశాలలో హ్యాండ్‌బాల్ జట్టు ఎంపికలో జేఎన్‌టీయూ జట్టు

అథ్లెటిక్స్‌లో సత్తా చాటిన దంత వైద్య విద్యార్థులు

పెదవేగి : రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఎథ్లెటిక్స్ మీట్‌లో సెయింట్ జోసెఫ్ దంత కళాశాల విద్యార్థులు ఇద్దరు ఎంపికైనట్లు కరస్పాండెంట్, సెక్రటరీ జి మోజెస్ ఆనందం వ్యక్తం చేశారు. డాక్టర్ వైఎస్ఆర్ హెల్త్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ నెల 24న విజయవాడలోని డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, వీపీ సిద్ధార్థ సైన్ పబ్లిక్ స్కూల్లో నిర్వహించిన అథ్లెటిక్స్ మీట్‌లో పెదవేగి మండలం దుగ్గిరాల సెయింట్ జోసెఫ్ దంత కళాశాల విద్యార్థులు సత్తాచాటారు. శుక్రవారం కళాశాల్లో ఏర్పాటుచేసిన అభినందన సభలో ఫాదర్ మోజెస్ మాట్లాడుతూ బీడీఎస్ రెండో సంవత్సరపు విద్యార్థులు సీహెచ్ నవీన్, జె నరేష్ ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఈనెల 7 నుంచి విజయవాడ సిద్ధార్థ మెడికల్ కళాశాల్లో కోచింగ్ నిర్వహించి, తొమ్మిదో తేదీ నుంచి 12వ తేదీ వరకు తమిళనాడు రాష్ట్రంలో ఫిజికల్ ఎడ్యుకేషన్ స్పోర్ట్స్ ఆఫ్ యూనివర్సిటీ చెన్నై నందు సౌత్, వెస్ట్ జోన్‌లో జరిగే అథ్లెటిక్స్ మీట్‌లో పాల్గొంటారని ఫిజికల్ డైరెక్టర్ నిట్టా నల్లయ్య చెప్పారు. సౌత్‌జోన్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ స్లీవరాజు అభినందించారు. డాక్టర్ వైఎస్ఆర్ యూనివర్సిటీ సెక్రటరీ స్పోర్ట్స్ బోర్డ్ డాక్టర్ ఈ త్రిమూర్తికి క్రీడాకారులు ధన్యవాదాలు తెలిపారు.

వలంటీర్లు, కన్వీనర్లు సమన్వయంతో పనిచేయాలి

ఎమ్మెల్యే వాసుబాబు

ఉంగుటూరు : రాబోయే ఎన్నికల్లో సీఎం జగన్ మరోసారి ముఖ్యమంత్రి కావడమే ధ్యేయంగా వలంటీర్లు, పార్టీ కన్వీనర్లు అంకుటిత దీక్షతో సమన్వయంతో పని చేయాలని ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాలవాసుబాబు స్పష్టం చేశారు. శుక్రవారం ఉంగుటూరులో స్వర్గీయ పాతూరి శివన్నారాయణ కమ్మ కల్యాణ మండపంలో వలంటీర్లు, నూతనంగా నియమింపబడ్డ పార్టీ గ్రామ కన్వీనర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వాసుబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. వలంటీర్లు, కన్వీనర్లు సేవాభావంతో పని చేయాలని చెప్పారు. ఏకుటుంబానికి ఎంత లబ్ధి చేకూరింది ప్రజలకు వివరించాలన్నారు. ఈసమావేశంలో నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు వేంద్ర వెంకటస్వామి మాట్లాడుతూ ప్రజలతో మమేకమై పని చేయాలని, పార్టీని పైకి తీసుకురావాలని అన్నారు. ఈవిషయంలో వలంటీర్లు, పార్టీ కన్వీనర్లు కలిసి పనిచేయాలన్నారు. వైసిపి మండల కన్వినర్ మరడమంగరావు మాట్లాడుతూ పేద ప్రజల అభివృద్ధే ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని తెలిపారు. ఎంపిపి గంటాశ్రీలక్ష్మి మాట్లాడుతూ అధిక మెజారిటీతో గెలిచేందుకు కన్వీనర్లు పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రేమాన్విత, ఉంగుటూరు 1ఎంపీటీసీ పెనుగొండ బాలకృష్ణ, ఉంగుటూరు 2 ఎంపీటీసీ సందకరాంబాబు, వైసీపీ దళిత విభాగం అధ్యక్షుడు గంట లక్ష్మణరావు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.



పార్టీ కన్వీనర్లు, వలంటీర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాసుబాబు

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఏలూరు (టూటౌన్): భవన నిర్మాణ రంగ కార్మికులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందజేసే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా మరింత అభివృద్ధి చెందాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి జి.రాజేశ్వరి సూచించారు. స్థానిక జిల్లా కోర్టు ప్రాంగణంలోని న్యాయసేవాసదన్ భవన్‌లో శుక్రవారం సాయంత్రం భవన నిర్మాణ రంగ కార్మికులు, యూనియన్ నాయకులతో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ అందించే ఉచిత లీగల్ సర్వీసులను వివరించారు. ఫిబ్రవరి 11న ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాజీయోగ్యమైన క్రిమినల్, చెక్ బౌన్స్, శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు కేసులు, సివిల్ కేసులను రాజీ చేసుకోవాలని సూచించారు. ప్యానల్ లాయర్ పి.వెంకటేశ్వరరావు, అసిస్టెంట్ కార్మిక శాఖ అధికారి పాల్గొన్నారు.

నేడు ఇంజనీరింగ్ కళాశాలలో వ్యాసరచన పోటీ

దెందులూరు: వేగవరం ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఉదయం 11 గంటలకు స్వామి వివేకానంద జయంతి సందర్భంగా వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించనున్నట్టు ఇంజనీరింగ్ కళాశాల ఏఓ కరుణానిధి తెలిపారు. జిల్లా సెట్‌వెల్ సీఈఓ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ పోటీల్లో విజేతలకు సాయంత్రం సర్టిఫికెట్లు, బహుమతులు ప్రదానం చేస్తామన్నారు.